:: శ్రీమద్భగవద్గీత – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 11.11.2020 ::

01. పల్లవి : తిరుమల గిరిరాయ దేవ రాహుత్తరాయ ।
సురత బిన్నాణరాయ సుగుణ కోనేటిరాయ ॥ ॥ తిరుమల ॥

02. చరణం : సిరుల సింగారరాయ చెలువపు తిమ్మరాయ ।
సరుస వైభవరాయ సకల వినోదరాయ ।
వర వసంతములరాయ వనితల విటరాయ ।
గురుతైన తేగరాయ కొండల కోనేటిరాయ ॥ ॥ తిరుమల ॥

03. చరణం : గొల్లెతల ఉద్దండరాయ గోపాలకృష్ణరాయ ।
చల్లువెదజాణరాయ చల్లపరిమళరాయ ।
చెల్లువడి ధర్మరాయ చెప్పరానివలరాయ ।
కొల్లలైన భోగరాయ కొండల కోనేటిరాయ ॥ ॥ తిరుమల ॥

04. చరణం : సామ సంగీతరాయ సర్వమోహనరాయ ।
ధామ వైకుంఠరాయ దైత్య విభాళరాయ ।
కామించి నిన్ను కోరితే కరుణించితివి నన్ను ।
శ్రీమంతుడ నీకు జయ శ్రీ వేంకటరాయ ॥ ॥ తిరుమల ॥

\- - -